జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | ఆదివారం 08 - 11 - 2026 | సంపుటి : 03 | సంచిక : 275 | పేజీలు : 8 | వెల రూ. 8.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి


Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor



మెదక్ పట్టణ అభివృద్ధికి రూ.9.11 కోట్లతో భారీ నిధులు.

WANTED

సమాజంలో ప్రజాధారణ పొందుతున్నజన సంఘర్షణ దిన పత్రికలో పని చేయుటకు మండల. జిల్లా స్థాయిలో రిపోర్టర్స్ కావలెను.అనుభవం కలవారికి ప్రాధాన్యత కలదు, కొత్తవారికి అవకాశం కలదు



పెరిగిన మెడికల్ పీజీ సీట్లు

- ఏపీలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలలకు 161 కొత్త పీజీ సీట్లు
- 2026-27 విద్యా సంవత్సరానికి ఎన్ఎంసీ అనుమతులు
- మొత్తం 15 వైద్య విభాగాల్లో సీట్ల పెంపు
- ఆర్థోపెడిక్స్ విభాగానికి అత్యధికంగా 27 సీట్లు
- తెలంగాణలోనూ అదనంగా 769 పీజీ సీట్ల పెంపు
- తెలంగాణ ప్రభుత్వ కళాశాలల్లో 300 సీట్లు అదనం
- తెలుగు రాష్ట్రాల్లో వైద్య విద్యార్థులకు భారీ ఊరట.....

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

ఏపీలో పీజీ వైద్య సీట్లు మరిన్ని పెరిగాయి. 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు 161 కొత్త పీజీ సీట్లను మంజూరు చేస్తూ జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 15 స్పెషాలిటీ కోర్సుల్లో ఈ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 163 పీజీ సీట్లు పెంచాలని ప్రతిపాదనలు పంపగా ఎన్ఎంసీ 161 సీట్లకు అనుమతించింది.

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యార్థులకు జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 2026-27 విద్యాసంవత్సరానికి 15 వైద్య విభాగాలకు కొత్తగా 161 పీజీ సీట్లను మంజూరు చేసింది.

ఆర్థోపెడిక్స్‌లో 27 సీట్లు, చర్మ, డీవీఎల్, ఈఎన్‌టీ, పాథాలజీ విభాగాలకు 16, రేడియో దయాగ్నసిస్‌కు 14, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ విభాగాలకు 12 చొప్పున మంజూరయ్యాయి. జనరల్ మెడిసిన్, ఎనస్థీషియాలజీ, ఆప్తల్మాలజీ, రెస్పిరేటరీ మెడిసిన్ విభాగాలకు ఎనిమిది మంజూరయ్యాయి. ఎమర్జెన్సీ మెడిసిన్, ప్రసూతి-గైనకాలజీ, సైకియాట్రీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలకు నాలుగు చొప్పున మంజూరయ్యాయి. ప్రస్తుతం ఎన్ఎంసీ మంజూరు చేసి 161 సీట్లను 2026-27 విద్యా సంవత్సరం పీజీ అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ ద్వారా చేయనున్నారు. ఎన్ఎంసీ మార్గదర్శకాలకు వైద్యశాలలో అనుగుణంగా బోధన సిబ్బంది నియామకాలు, పడకల పెంపు, వైద్య పరికరాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపడంతో అదనపు సీట్ల మంజూరు సాధ్యమైందని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. మెడికల్ పీజీ సీట్లు పెరగడంతో విద్యార్థులకు ఊరట దక్కింది. తెలంగాణలో కూడా 2026-27 విద్యా సంవత్సరానికి వైద్యవిద్య పీజీ సీట్ల సంఖ్య భారీగా పెరిగాయి. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్శిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో కలిపి కొత్తగా 769 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 300 పీజీ సీట్లు పెరిగాయి.. 400 సీట్లు పెంచాలని ఎన్ఎంసీకి ప్రతిపాదనలు పంపించారు. అనంతరం పరిశీలన తర్వాత



నీళ్లన్నీ తాగేందుకే

గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరంటూ కేటీఆర్‌పై విమర్శలు

సంక్రాంతి తర్వాత అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్న సీఎం రేవంత్

ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులుంటాయని ప్రజలకు అప్రమత్తం

ప్రాజెక్టుల్లోని నీళ్లు తాగునీటికే సరిపోతాయని స్పష్టీకరణ

రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచన

తెలంగాణ, జన సంఘర్షణ :

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరిపోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందరం కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని సీఎం ప్రకటించారు. మూడు రోజుల కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం హకీంపేట, దుద్యాల మండలాల్లో రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉంటే తెలంగాణలోనే కరవు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని రేవంత్ విమర్శించారు. బావబామ్మర్దులు ఊళ్లపై పడి అబద్ధాలు చెబుతారని, వారి మాటలు విని రైతులు నష్టపోవద్దని అన్నారు. ప్రస్తుత

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?



- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఖండించిన జగన్
- బ్యాలెట్ బాక్సుల తరలింపును ప్రశ్నించినందుకు అరెస్టు చేశారని ఆరోపణ
- టీడీపీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని విమర్శ

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై తప్పుడు కేసులు బనాయించి, నిర్బంధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే పాలన నడుస్తోందని, ఇది అత్యంత హేయమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. గురువారం పరిషత్ ఎన్నికల పోలింగ్ ముగిశాక, గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం నుంచి నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్‌కు వెళ్లాల్సిన బ్యాలెట్ బాక్సులను మధ్యలో నల్లపాడు వద్ద ఎందుకు దించారని జగన్ ప్రశ్నించారు. ఈ అక్రమాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. తప్పు చేసి, బ్యాలెట్ బాక్సులు మార్చే ప్రయత్నం చేస్తూ, మళ్లీ తమ వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ఒక

జగన్ మేనత్త ఊరిలో టీడీపీ

తమ్మినపట్నంలో ఒక్క ఓటు తేడాతో అరుణ విజయం

చంద్రవరంలో మూడు ఓట్ల ఆధిక్యంతో టీడీపీ గెలుపు

పాచిపెంటలో తండ్రి, కుమార్తెకు విజయం

పెదమల్లంలో తోడికోడళ్ల పోరులో జనసేన అభ్యర్థి గెలుపు

పోస్టల్ బ్యాలెట్లలో భారీగా చెల్లని ఓట్లు

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

ఏపీ పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో అభ్యర్థులు గెలుపొందగా.. మరికొన్ని చోట్ల కుటుంబ సభ్యుల మధ్యే రాజకీయ పోరు సాగింది. ఒకచోట తండ్రి, కుమార్తె విజయం సాధించగా.. మరోచోట తోడికోడళ్ల మధ్య జరిగిన



పల్లె, పట్టణం ఏకమై కూటమికి పట్టం కట్టాయి

పరిషత్ ఎన్నికల్లోనూ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్న ఎమ్మెల్యే

ఎన్నికల ఫలితాలపై జగన్ వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు నిదర్శనమని విమర్శ

పులివెందులలో ఓటమిపైనా వైసీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలన్న గద్దె రామ్మోహన్

ప్రజా తీర్పును అపహాస్యం చేయడం మానుకోవాలని హితవు

కూటమి పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని ఫలితాలు చెబుతున్నాయని వెల్లడి



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రజలు కూటమి పాలనకే సంపూర్ణ మద్దతు ప్రకటించారని, పరిషత్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని అందించి తమపై విశ్వాసాన్ని మరోసారి చాటారని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పేర్కొన్నారు. ఇంతటి ఘన

పెరిగిన మెడికల్ పీజీ సీట్లు



300 సీట్ల పెంపునకు అనుమతి లభించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,766కు చేరనుంది. ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో 469 సీట్లు అదనంగా అందుబాటులోకి వచ్చాయి.. వాటిని కలిపి మొత్తం పీజీ సీట్ల సంఖ్య 2,419కు చేరింది. మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో కలిపి 4,185 పీజీ సీట్లు ఈ విద్యా సంవత్సరానికి అందుబట్లోకి రానున్నాయి. మొత్తం మీద చూస్తే తెలుగు రాష్ట్రాలకు మెడికల్ పీజీ సీట్లు భారీగా పెరిగాయి.

నీళ్లన్నీ తాగేందుకే



పరిస్థితుల్లో వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసుకోకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు వెళ్తున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణల్లో నిజం లేదని సీఎం అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో 16 టీఎంసీల నీరు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దించే పరిస్థితి కూడా లేదన్నారు. బీఆర్ఎస్ అవినీతి వల్లే ఈ మూడు బ్యారేజీలు పనిచేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన దేవాదుల, వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్టులే ప్రస్తుతం రైతులకు, ఖమ్మం జిల్లాకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పాలమూరు నుంచి గెలిచిన కేసీఆర్ భారీ బడ్జెట్ ఖర్చు చేసినా అక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని రేవంత్ విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి పేరు, స్థలం, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలోనే కూలిపోయిందని ఆరోపించారు. వచ్చే డిసెంబరులో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ అనుమతి కోరుతున్నామని, ఆ సమావేశాల్లో ఎల్నినో, కాళేశ్వరం అంశాలపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం అంచనాలు పెంచడంపై కేటీఆర్ చేస్తున్న విమర్శలకూ సీఎం సమాధానమిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొడంగల్ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.2 లక్షలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం ఇస్తోందన్నారు. హైదరాబాద్-లగచర్ల ప్రాంతాన్ని ఢిల్లీ-నోయిడా తరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కేటీఆర్ వేషభాషలు మార్చుకున్నా ప్రజలు నమ్మరని రేవంత్ ఎద్దేవా చేశారు. గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరని వ్యాఖ్యానించారు. తాను మూడేళ్లుగా గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని చెప్పారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని, అబద్ధాలు ప్రచారం చేస్తున్న కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

జగన్ మేనత్త ఊరిలో టీడీపీ

పోటీలో కూటమి అభ్యర్థి గెలిచారు. ఎన్టీఆర్ జిల్లా గణపవరంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి విజయం సాధించారు. ఈ గ్రామం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరి, జగన్ మేనత్త విమలమ్మ స్వగ్రామం కావడం గమనార్హం. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నంలో టీడీపీ అభ్యర్థి అరుణ రీకౌంటింగ్ తర్వాత ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. తొలుత ఆరు ఓట్ల తేడా రావడంతో అధికారులు మళ్లీ లెక్కింపు చేపట్టారు. ఫలితం వెలువడిన తర్వాత వైకాపా అభ్యర్థి కౌంటింగ్ కేంద్రం వద్ద బైఠాయించి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చంద్రవరం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి కాట్రూ శ్రీనివాసరావు కేవలం మూడు ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం మాతుమూరు, పాంచాలి ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులుగా పోటీ చేసిన తండ్రి జి.యుగంధర్, కుమార్తె కావ్య గెలుపొందారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెదమల్లంలో తోడికోడళ్ల మధ్య జరిగిన పోరులో జనసేన అభ్యర్థి బోడపాటి మంగదేవి 18 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి 1, 2 ఎంపీటీసీ స్థానాల్లో వైకాపా అభ్యర్థులు తుమ్మ కల్పన, గొడుగుల బంగార్రాజు గెలుపొందారు. నక్కపల్లి-2 పరిధిలోనే హోంమంత్రి అనిత నివాసం ఉండటం గమనార్హం. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఏఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు సందర్భంగా బ్యాలెట్ బాక్సులో ఓట్లతోపాటు కరపత్రాలు బయటపడ్డాయి. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల బ్యాలెట్ బాక్సుల్లో ఈ కరపత్రాలను గుర్తించారు. గ్రామానికి వెళ్లే రహదారిలో రైల్వే గేటు వద్ద యూ ఆకారంలో అండర్‌పాస్ నిర్మించవద్దని, ప్రధాన రహదారికి అనుసంధానంగా బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థులు వాటిలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ స్పందించాలని కోరారు. తిరుపతి రూరల్ జడ్పీటీసీ స్థానంలో వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి ధనలక్ష్మి తరఫున వారి కుటుంబ సభ్యులు కౌంటింగ్ కేంద్రానికి వచ్చి లెక్కింపును పరిశీలించారు. మరోవైపు పోస్టల్ బ్యాలెట్లలో చెల్లని ఓట్లు భారీగా నమోదయ్యాయి. అల్లూరి జిల్లా అనంతగిరిలో 137 పోస్టల్ ఓట్లకు 91 చెల్లనివిగా తేలాయి.

సంపాదకీయం

మీడియా ముసుగులో మాయాజాలం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం!



స్పెషల్: ప్రజల పక్షాన నిలవాల్సిన మీడియా.. రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారితే ప్రజాస్వామ్యానికి అంతకంటే పెద్ద నష్టం మరొకటి ఉండదు. ప్రజాస్వామ్యంలో మీడియాకు ఎంతో కీలకమైన స్థానం ఉంది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన మీడియా వ్యవస్థ.. సమాజంలో జరుగుతున్న తప్పులను వెలుగులోకి తీసుకురావాలి. అధికారంలో ఉన్నవారు ఎవరైనా సరే వారి తప్పులను ప్రశ్నించాలి. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లాలి. నిరుపేదలకు న్యాయం జరిగేలా తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని మీడియా సంస్థలు అనుసరిస్తున్న వైఖరి ఆందోళన కలిగిస్తోంది. ప్రజల గొంతుకగా మారాల్సిన మీడియా.. కొన్నిచోట్ల రాజకీయ పార్టీల గొంతుకగా మారిపోతోంది. వాస్తవాలను చూపించాల్సిన తెరపై వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ అజెండాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు వార్త అంటే వాస్తవానికి ప్రతిరూపంగా ఉండేది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు దాని వెనుక ఉన్న కారణాలు, బాధ్యులు, ప్రజలపై పడే ప్రభావం వంటి అంశాలను విశ్లేషించి ప్రజలకు అందించేవారు. వార్తను ప్రచురించే ముందు నిజానిజాలను నిర్ధారించుకునేవారు. కానీ నేటి పోటీ ప్రపంచంలో కొన్ని మీడియా సంస్థలు వార్తల నాణ్యత కంటే సంచలనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ముందుగా వార్తను అందించాలనే ఆతృతలో నిజానిజాలను పరిశీలించడం మరిచిపోతున్నాయి. ఒక వ్యక్తిపై ఆరోపణ వస్తే అది నిజమా కాదా అని నిర్ధారించకుండానే కథనాలు ప్రసారం చేస్తున్నాయి. ఫలితంగా వ్యక్తుల ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా సమాజంలో అనవసరమైన అపోహలు, విద్వేషాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రాజకీయ వార్తల విషయంలో కొన్ని మీడియా సంస్థల వైఖరి మరింత ఆందోళనకరంగా మారింది. ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే దాని నిర్ణయాలను సమర్థించడం, ప్రతిపక్షంలో ఉంటే దాని ప్రతి చర్యను తప్పుబట్టడం వంటి ధోరణి కనిపిస్తోంది. అధికార పార్టీ చేసిన తప్పును చిన్నదిగా చూపించడం, ప్రతిపక్షం చేసిన చిన్న పొరపాటును పెద్ద నేరంగా చిత్రీకరించడం వంటి పద్ధతులు జర్నలిజం విలువలకు విరుద్ధం. ప్రజలకు ఏది నిజమో తెలియజేయాల్సిన మీడియా.. ఏది నమ్మాలో కూడా తానే నిర్ణయించే స్థాయికి వెళ్లడం ప్రమాదకరం. మీడియా పని రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం కాదు. ప్రజలకు వాస్తవాలను అందించడం. ఇక టెలివిజన్ చర్చల పరిస్థితి చూస్తే మరింత విచిత్రంగా ఉంది. ప్రజలకు ఉపయోగపడే అంశాలపై లోతైన చర్చ జరగాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలు, అరుపులు, కేకలకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. నిరుద్యోగం, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, ధరల పెరుగుదల, పేదరికం వంటి అంశాలు తెరమరుగవుతున్నాయి. వాటి స్థానంలో రాజకీయ నాయకుల మధ్య మాటల యుద్ధాలు ప్రధాన వార్తలుగా మారుతున్నాయి. చర్చలో పాల్గొనే వారు సమస్యకు పరిష్కారం చూపించడం కంటే తమ పార్టీ వాదనను గట్టిగా వినిపించడానికే ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రజలకు సమాచారం అందించే ప్రక్రియ కాదు.. రాజకీయ ప్రచారానికి మరో రూపం మాత్రమే. మరోవైపు సోషల్ మీడియా ప్రభావంతో తప్పుడు వార్తలు మరింత వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. కొన్ని వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానళ్లు, సామాజిక మాధ్యమాల ఖాతాలు సరైన ఆధారాలు లేకుండానే వార్తలను ప్రచారం చేస్తున్నాయి. వ్యూస్, లైక్స్, ఆదాయం కోసం సంచలన శీర్షికలు పెడుతున్నాయి. ఒక వార్తలోని కొంత భాగాన్ని మాత్రమే చూపించి ప్రజల్లో తప్పుడు అభిప్రాయాలు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజకీయ, సామాజిక, మతపరమైన అంశాల్లో ఇలాంటి ప్రచారం సమాజంలో విభేదాలకు కారణమవుతోంది. స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, ఆ స్వేచ్ఛ పేరుతో అసత్యాలను ప్రచారం చేసే హక్కు ఎవరికీ లేదు. అయితే మీడియా వ్యవస్థలో జరుగుతున్న ప్రతి తప్పుకు జర్నలిస్టులనే బాధ్యులను చేయడం కూడా సరికాదు. క్షేత్రస్థాయిలో పనిచేసే అనేకమంది జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ నిజమైన వార్తలను ప్రజల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, యాజమాన్యాల ఒత్తిళ్లు, రాజకీయ ప్రభావాలు వంటి సమస్యల మధ్య పనిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టుల వృత్తిపరమైన స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత మీడియా యాజమాన్యాలపై ఉంది. వార్తా విభాగానికి, వ్యాపార ప్రయోజనాలకు మధ్య స్పష్టమైన విభజన ఉండాలి. ప్రకటనల కోసం వార్తలను మార్చడం, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కథనాలను నిలిపివేయడం వంటి చర్యలకు స్వస్తి పలకాలి. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా చెప్పుకునే మీడియా తన బాధ్యతను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వాలను ప్రశ్నించడం ఎంత ముఖ్యమో, ప్రతిపక్షాల తప్పులను ప్రశ్నించడం కూడా అంతే ముఖ్యం. ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకున్నది ఎవరు అన్నది చూడకుండా వాస్తవాలను బయటపెట్టాలి. తప్పు చేసిన వ్యక్తి రాజకీయంగా ఎవరికి చెందినవారైనా, ఆర్థికంగా ఎంతటి బలవంతుడైనా ప్రశ్నించగలిగే ధైర్యం మీడియాకు ఉండాలి. అదే నిజమైన జర్నలిజం. అలాగే ప్రజలకు కూడా మీడియా వార్తలను గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించే అలవాటు రావాలి. ఒకే వార్తను వివిధ మీడియా సంస్థల్లో పరిశీలించాలి. ఆధారాలు ఉన్నాయా? సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకున్నారా? వార్తకు, అభిప్రాయానికి మధ్య తేడా ఉందా? అనే విషయాలను గమనించాలి. ప్రజల్లో మీడియా అక్షరాస్యత పెరిగినప్పుడే తప్పుడు ప్రచారానికి అడ్డుకట్ట వేయగలుగుతాం. చివరిగా ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. మీడియా అనేది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు. అది ప్రజల విశ్వాసంపై నిలబడే వ్యవస్థ. ఆ విశ్వాసాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మీడియా సంస్థపై ఉంది. వార్తను అమ్మకపు వస్తువుగా, జర్నలిజాన్ని రాజకీయ వ్యాపారంగా మార్చుకుంటే నష్టపోయేది ఒక్క మీడియా రంగం మాత్రమే కాదు.. మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ. అధికారాన్ని ప్రశ్నించాల్సిన మీడియానే అధికారానికి తలవంచితే సామాన్యుడి గొంతు వినిపించేది ఎవరు? ప్రజల సమస్యలను పట్టించుకునేది ఎవరు? అందుకే మీడియా తన అసలు లక్ష్యాన్ని గుర్తించాలి. వ్యక్తుల కోసం కాదు.. పార్టీల కోసం కాదు.. ప్రజల కోసం పనిచేయాలి. ఎందుకంటే మీడియా బలంగా ఉంటే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది. మీడియా తన బాధ్యతను మరిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలు మోగినట్లే!

పల్లె, పట్టణం ఏకమై కూటమికి పట్టం కట్టాయి



విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ విమర్శలు :
రాష్ట్రంలో సుమారు 2.6 కోట్ల మంది ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటే, "ఇవి అసలు ఎన్నికలేనా?" అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చులకనగా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని గద్దె మండిపడ్డారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. "2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తే, ఓటమిని జీర్ణించుకోలేక ఈవీఎంలపై నిందలు వేశారు. ఇప్పుడు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరిగితే అంతకంటే ఘనమైన విజయాన్ని ప్రజలు కూటమికి అందించారు. మరి ఇప్పుడు దేనిని తప్పుపడతారో జగన్ సమాధానం చెప్పాలి" అని గద్దె నిలదీశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేతలు వాస్తవాలను గ్రహించి, ఫలితాలను వక్రీకరించడం మానుకోవాలని హితవు పలికారు.

పులివెందుల తీర్పుతోనైనా కళ్లు తెరవండి :
నామినేషన్లు వేయనివ్వలేదంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధమని గద్దె రామ్మోహన్ కొట్టిపారేశారు. సుమారు 9 వేలకు పైగా స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి 19 వేల మంది, వైసీపీ నుంచి 16 వేల మందికి పైగా నామినేషన్లు దాఖలు చేశారని గుర్తుచేశారు. ఇంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగినా అసత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పునే, గ్రామీణ ప్రజలు పరిషత్ ఎన్నికల్లో పునరావృతం చేశారని తెలిపారు. "చివరకు జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోనూ జడ్పీటీసీ స్థానాన్ని కూటమి భారీ మెజారిటీతో గెలుచుకుంది. ఈ ఫలితాలు ఎందుకు వచ్చాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి, ఎన్నికలనే ప్రశ్నించడం వారి అపరిపక్వతకు నిదర్శనం" అని ఆయన విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పాలనను, అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఆ చేదు జ్ఞాపకాలే ఈ తీర్పునకు కారణమని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంపై గౌరవం లేని వ్యక్తి జగన్ :
జగన్ మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపైనా, ఎన్నికల ప్రక్రియపైనా ఏమాత్రం గౌరవం లేదని గద్దె రామ్మోహన్ తీవ్రంగా విమర్శించారు. "ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టించాలనే కుట్రతో రోజూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఆయన తీరు చూస్తుంటే ఓటు వేయడానికి కూడా ఆసక్తి లేనట్లుంది. అలాంటి వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారు? రాజకీయాల్లో గెలుపోటములను సహజంగా స్వీకరించకుండా అబద్ధాలతో కాలం గడపలేరు" అని హెచ్చరించారు. తాము ఈ ఎన్నికలను రెండున్నరేళ్ల పాలనపై ప్రజాభిప్రాయ సేకరణగా (రెఫరెండం) భావించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ నేతృత్వంలో ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, లోపాలుంటే సరిదిద్దుకుని మరింత నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి పథకాలతో ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని గద్దె వివరించారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుని 2029 ఎన్నికల్లోనూ సంపూర్ణ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు ఆయన మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?

ఎమ్మెల్సీపై డెకాయిటీ, దొంగతనం కేసులు పెట్టడం కంటే దుర్మార్గం ఏముంటుందని నిలదీశారు. ఈ సందర్భంగా చంద్రబాబును ఉద్దేశించి, "ఈ స్థానిక ఎన్నికల్లో నామినేషన్ల నుంచి బ్యాలెట్ బాక్సుల వరకు అన్నింటినీ రిగ్గింగ్ చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే, ప్రశ్నించిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా? అధికార, పోలీసు బలంతో అక్రమాలు దాచిపెట్టలేరు. మీ అప్రజాస్వామిక పద్ధతులను దేశమంతా చూస్తోంది. ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ తన ట్వీట్‌లో హెచ్చరించారు.

ప్రమిద దీపాల వెనుక దీనగాథ





మంజుల పత్తిపాటి

జన సంఘర్షణ : మట్టిని చెమట చుక్కలతో ప్రమిదలుగా తయారుచేసిన కష్ట జీవిని చిల్లర బేరాలతో కించపరచకండి..! పేదవారని జాలి చూపి... వారి ఆత్మగౌరవాన్ని గాయపరచకండి..! మనం కొనే ప్రతి ప్రమిదలో వారి ఆకలి దాగి ఉంది..! మనం ఇచ్చే ప్రతి పైసలో వారి సంతోషాల దీపావళి దాగి ఉంది..! బేరమాడకుండా కొందాము..! వాళ్ల ఇంటిలో దీపం వెలగనిద్దాం..! మానవత్వపు వెలుగుల వెన్నెల్లో మీ జీవితం నిత్యం ప్రకాశించాలని ఆకాంక్షిస్తూ... మీకు, మీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు! రచన: మంజుల పత్తిపాటి చరవాణి 9347042218 మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం.

దీపావళి వెలుగులు. ప్రతి ఇంటా సంతోషాల వెల్లువ.

మెదక్ జిల్లా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసభాపతి పద్మ దేవేందర్ రెడ్డి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మాజీ ఉపసభాపతి,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు శు భాకాంక్షలుతెలిపారు.దీపాల కాంతులతో ప్రతి ఇల్లు ప్రకాశించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆప్యాయతలు వెల్లివిరియాలని కోరుకున్నారు. పండుగ ప్రజల్లో కొత్త ఆశలు, సానుకూల ఆలోచనలు నింపాలని పేర్కొన్నారు. దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడంతో పాటు భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా టపాసులు కాల్చే సమయంలో చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చేలా చూడాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

మోటకొండూరు మండల నూతన విద్యార్థి సంఘం కమిటీ ఎన్నిక



సమాజహితం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలి: బిర్రు మహేందర్ మాదిగ, నల్ల చంద్రస్వామి మాదిగలి

యాదాద్రి భువనగిరి జిల్లా- మోటకొండూరు/నవంబర్ 07(జన సంఘర్షణ): ఎస్సీ వర్గీకరణ సాధన అనంతరం కుల, మత, వర్గ, లింగ వివక్షతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా భవిష్యత్ ఉద్యమాలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్ల చంద్రస్వామి మాదిగ పిలుపునిచ్చారు.మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ మోటకొండూరు మండల అధ్యక్షుడు కొంపల్లి పరుశరామ్ మాదిగ అధ్యక్షతన మాదిగ విద్యార్థి సమాఖ్య మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిర్రు మహేందర్ మాదిగ, విశిష్ట అతిథిగా నల్ల చంద్రస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ఉద్యమం విజయవంతమైనా దాని వెనుక విద్యార్థి శక్తి కీలకంగా ఉంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయవంతం కావడంలో మాదిగ విద్యార్థులు అద్వితీయ పాత్ర పోషించారని గుర్తుచేశారు.దేశంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు, కుల, మత, లింగ వివక్షతలను రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. సమాజహితం, సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు మహనీయుల ఆశయాల బాటలో భవిష్యత్ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం మరింత శక్తివంతంగా ముందుకు సాగాలంటే విద్యార్థులు ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ప్రతి విద్యాసంస్థ, వసతి గృహంతో పాటు ప్రతి గ్రామం, మండలంలో నూతన విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ 20లోపు క్షేత్రస్థాయిలో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి నూతన కమిటీలను ఏర్పాటు చేసి భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం చేయాలని కోరారు.అనంతరం మోటకొండూరు మండల మాదిగ విద్యార్థి సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బోగరం వీరేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా మహంకాళి ప్రవీణ్ మాదిగ, అధికార ప్రతినిధిగా గంధమల్ల ప్రశాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల ప్రసాద్ మాదిగ, కార్యదర్శిగా బోగరం సాయి కుమార్ మాదిగ, సహాయ కార్యదర్శిగా దుర్గాప్రసాద్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా జి. ప్రసాద్ మాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు గోసంగి పరమేశ్వర్లు మాదిగ, మండల ఇన్‌చార్జి ఆడెపు శ్రీనివాస్ మాదిగ, యాదన్న మాదిగ, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. సంక్షేమమా? సమస్యలకు స్వాగతమా

అవసరమైన వారికి అందాల్సిన వెసులుబాటు... అనవసరమైన రద్దీకి కారణం కాకూడదు!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, నవంబర్ 07(జనసంఘర్షణ): మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక సమానత్వం అనే లక్ష్యాలతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం నిజంగా స్వాగతించదగిన నిర్ణయం. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలు, రోజువారీ కూలీలు, చిరుద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు రాకపోకలు సాగించే మహిళలకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. వారి ప్రయాణ ఖర్చు తగ్గి కుటుంబ ఆర్థిక భారాన్ని కొంతవరకు తగ్గించగలుగుతుంది. అయితే ప్రతి సంక్షేమ పథకానికీ ఒక లక్ష్యం, ఒక పరిధి, ఒక ప్రాధాన్యత ఉండాలి. ఉచిత బస్సు ప్రయాణం అవసరమైన మహిళలకు వరంగా మారాలి కానీ, ప్రయాణ అవసరం లేని వారిని కూడా ఆకర్షించి ప్రజా రవాణా వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టే పరిస్థితి రాకూడదు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కారణంగా బస్సుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడుతున్నదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల సంఖ్య పెరిగినా అందుకు తగినట్లుగా బస్సుల సంఖ్య పెరగకపోవడం ప్రధాన సమస్యగా మారుతోంది. ఫలితంగా ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, విద్యార్థినులు, యువత, అత్యవసర పనుల మీద ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సమయపాలన పాటించాల్సిన ఉద్యోగస్తులకు బస్సుల్లో సీట్లు దొరకకపోవడం, బస్సులు కిక్కిరిసిపోవడం, బస్టాండ్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి రావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో బస్సులోకి ఎక్కలేకపోవడం, దిగాల్సిన చోట దిగలేకపోవడం కూడా ప్రయాణికులకు అసౌకర్యంగా మారుతోంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఎప్పుడో ఒకసారి మాత్రమే బస్సులో ప్రయాణించే, సొంత వాహనాలు లేదా ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు కలిగిన మహిళలకు కూడా ఉచిత ప్రయాణం అందుబాటులో ఉండటం వల్ల ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం పడుతుందా? ఆ నిధులను మరింత అవసరమైన వర్గాల సంక్షేమానికి వినియోగించవచ్చా? అనే ప్రశ్నలు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఉద్యోగస్తులైన మహిళలు, యువత విషయంలో వారి ప్రయాణ అవసరాలు, సమయపాలన, రవాణా సౌకర్యాల లభ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక విధానం రూపొందించాలి. ఉచిత ప్రయాణం అందరికీ ఒకే విధంగా వర్తింపజేయడం కంటే, ఆర్థికంగా వెనుకబడినవారికి, రోజువారీ ప్రయాణం తప్పనిసరైనవారికి ప్రాధాన్యత కల్పించడం సమంజసంగా ఉంటుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని పునఃసమీక్షించి కొన్ని నిర్మాణాత్మక మార్పులు చేపట్టాలి.

పరిష్కార మార్గాలు: ఆర్థికంగా బలహీనమైన మహిళలకు ఉచిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి. నిత్యం ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించాలి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలి. విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి గమ్యస్థానాలకు చేరేలా ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయాలి. బస్సుల సంఖ్య, సిబ్బంది, నిర్వహణకు తగిన బడ్జెట్ కేటాయించాలి. పథకం అమలుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి అవసరమైన మార్పులు చేయాలి. ప్రజా సంక్షేమం అంటే కేవలం ఉచిత సౌకర్యాలు కల్పించడం మాత్రమే కాదు. ప్రజలకు అవసరమైన సేవలను నాణ్యంగా, సమయానికి, గౌరవప్రదంగా అందించడం కూడా ప్రభుత్వ బాధ్యతే! మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవసరమే. కానీ ఆ పథకం వల్ల ఇతర మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు ఇబ్బందులు పడకూడదు. సంక్షేమ పథకం ఒక వర్గానికి ఉపశమనం కలిగిస్తూ మరో వర్గానికి అసౌకర్యం కలిగిస్తే దాని అమలు విధానాన్ని తప్పకుండా సమీక్షించాలి. ముగింపుగా ఒక్క మాట... ఉచిత ప్రయాణం కన్నా సౌకర్యవంతమైన ప్రయాణం ముఖ్యం. పథకం కన్నా ప్రజల ప్రయోజనం ముఖ్యం. సంక్షేమం పేరుతో సమస్యలను పెంచడం కాదు, సమస్యలకు పరిష్కారం చూపడమే నిజమైన ప్రజాపాలన! మహిళా సంక్షేమానికి మా మద్దతు... ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుదలకు మా ఆకాంక్ష... అవసరమైన వారికి ప్రాధాన్యత, అందరికీ ప్రయాణ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలి!

సూచన: ఈ వ్యాసం ఉచిత బస్సు పథకానికి పూర్తిగా వ్యతిరేకం కాదు. దాని అమలులో ఉన్నట్లు భావిస్తున్న సమస్యలను చర్చిస్తూ, అవసరానికి అనుగుణంగా విధానపరమైన మార్పులను కోరే విమర్శనాత్మక వ్యాసం.
బత్తుల. వెంకటేశ్వర్లు, చర్ల

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.





- ఈ నెల 11వ తేదీ నుంచి గామసభల ద్వారా ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురయ్యే వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి తదితర సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో ఎల్ నీ నో ప్రభావం దాన్ని ఎదుర్కొనే అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వనరుల పరిరక్షణ, ప్రత్యామ్నాయ పంట విధానాలు తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు.గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ ఘనంగా జరగాలి.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ సంతోషంగా జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ,అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని.

- డిసెంబర్ 29న చలో హైదరాబాద్.
- కార్యక్రమ కరపత్రం భద్రాచలంలో ఆవిష్కరణ. కార్యక్రమాన్ని జయప్రదం చేయండి పిలుపు.
- సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, నవంబర్ 07(జనసంఘర్షణ): నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం నిరంకుశ, ఫాసిస్టు విధానాలు వేడనాడాలని సర్ పేరుతో ప్రతిపక్షాల ఓట్లను రద్దు చేయటాన్ని ఆపాలని, రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని ,రైతు పంటలకు కనీస మద్దతు ధరలు ఖర్చుల మీద 50 శాతం అదనంగా కలిపి నిర్ణయించాలని, ప్రభుత్వ సంస్థల ద్వారానే కొనుగోలు చేయాలని,అలాగే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 420 వాగ్దానాలు చేసిందని వాటిని అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం జరిగిందని, ఇప్పటికైనా ఈ నిర్లక్ష్యం విడనాడి వాటి అమలకు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా కరువు నివారణ చర్యలు చేపట్టాలని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇల్లు వివిధ రకాల పెన్షన్లు ఇవ్వాలని ఉపాధి పనికి 2 వందల రోజులు పని దినాలు ఇచ్చి రోజుకూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని ,విద్యారంగ సమస్యల పరిష్కరించాలని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లతో డిసెంబర్ 29న వేలాది మందితో హైదరాబాదులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ర్యాలీ బహిరంగ సభ జరప తలపెట్టామని సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చేల రంగారెడ్డి ,జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం ఈరోజు భద్రాచలంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో కరిపత్రాన్ని ఆవిష్కరించి ప్రకటించారు. ఈ సభకు ర్యాలీకి జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అన్ని వర్గాల ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కెచ్చేల కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయన్న పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్,పి ఓ డబ్ల్యూ డివిజన్ అధ్యక్షులు మునిగేలా మహేశ్వరి, శాంతక్క, పిరిదోజ్, రమాదేవి, భాస్కర్, ప్రణయ్, ప్రసాద్, బ్లేస్సి, హాజర్ తదితరులు పాల్గొన్నారు.



టేకులగూడెంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ





అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో నూతన ప్రజాస్వామిక సమాజ సాధనకు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్ : సింగరేణి మండలం టేకులగూడెం గ్రామం, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ టేకులగూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకులగూడెం గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణ మరియు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం 1969లో నక్సల్బరి ఉద్యమం నుంచి ప్రారంభమై శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలకు విస్తరించిందని అన్నారు. ఈ ఉద్యమ క్రమంలో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎందరో విప్లవకారులు రాజ్యహింసకు నేలకొరిగారని, ప్రజల విముక్తి కోసం తమ ప్రాణాలను అర్పించిన వారంతా విప్లవోద్యమ అరుణతారలని కొనియాడారు. భారత విప్లవోద్యమంలో ప్రముఖ నాయకులైన దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, సత్యనారాయణ సింగ్, కాను సన్యాల్, చారు మజుందార్ తదితరులు విప్లవోద్యమ నిర్మాణం కోసం తమ జీవితాలను అంకితం చేశారని గుర్తుచేశారు. శ్రీకాకుళం విప్లవోద్యమంలో పంచాది కృష్ణమూర్తి, నిర్మల, ఆదిభట్ల కైలాసం, చాగంటి భాస్కరరావు, దేవినేని మల్లికార్జున్, సుబ్బారావు పాణిగ్రాహి, రమేష్ చంద్ర సాహూ తదితరుల నుంచి పైల వాసుదేవరావు, చంద్రమ్మ, జయమ్మ, కుమార్ వరకు అనేకమంది ప్రజా ఉద్యమాల కోసం ప్రాణాలర్పించారని తెలిపారు. అదేవిధంగా గోదావరి లోయ విప్లవోద్యమంలో తొలి అమరులైన కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, వెంకన్నల నుంచి రామ నర్సయ్య, నీలం రామచంద్రయ్య, రాయల సుభాష్ చంద్రబోస్, డి.వి. కృష్ణ, దొరన్న, ధర్మన్న, బాటన్న, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కుమార్, నారాయణ, జానకిరామ్ రెడ్డి తదితరులు ప్రజా పోరాటాల్లో అమరులయ్యారని అన్నారు. అలాగే కోటన్న, సీతారామారావు, సుసేన, చింతలక్ష్మి, సోముల పరశురాములు, మాధవ్ అన్న, విక్రమ్ అన్న, ఎల్లన్న, మురళి, పగడాల వెంకన్న, ముస్మి, గణేష్, ఏనుగు అప్పయ్య, సీతక్క, గడ్డం వెంకట నరసమ్మ, రాయల చంద్రశేఖర్, యాదన్న తదితరులు విప్లవోద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా టేకులగూడెం గ్రామానికి చెందిన కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణలు ప్రజా ఉద్యమాల కోసం చేసిన త్యాగాలు గ్రామ ప్రజలకు, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వీరితో పాటు అరుణోదయ రామారావు, నాగన్న, ఏనుగుల వెంకన్న, జన్ను సార్, శ్రీశైలం తదితరులు ప్రజా ఉద్యమాల్లో అమరమూర్తులుగా నిలిచారని అన్నారు. అలాగే అతివాద ధోరణులు, అరాచకాలకు బలైన గుగ్గిల లక్ష్మయ్య, పీట్ల ఎల్లన్న, కుమారస్వామి, పోచన్న, వేములపల్లి కిరణ్, సాయన్న, పులుసు వెంకన్న, కట్ట నరసింహారెడ్డి, దూడల వెంకన్న, కోలా శంకర్, తుమ్మలపల్లి హనుమంతరావు, బిక్కుమీయా, గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు, చేపూరి ధనుంజయ తదితరులు కూడా భూమి, భుక్తి, విముక్తి కోసం తమ ప్రాణాలను అర్పించారని వివరించారు. దేశంలో పేద ప్రజల కష్టాలు, కన్నీళ్లు తొలగాలని, పేద ప్రజల విముక్తి కోసం తమ అమూల్యమైన జీవితాలను త్యాగం చేసిన కమ్యూనిస్టు అమరవీరుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత విప్లవోద్యమ చరిత్రలో వందలాది, వేలాది మంది కమ్యూనిస్టు విప్లవకారులు ప్రజల హక్కుల కోసం, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని విమర్శించారు. దేశంలో పేదలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో నూతన ప్రజాస్వామిక సమాజ సాధన లక్ష్యంగా విశాల ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయాలని, ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్, ప్రగతిశీల యువజన సంఘం (గ్రూ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్, ఖజఙ సంయుక్త మండల కార్యదర్శి ధరావత్ సక్రు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొలిసెలం శ్రీను, స్వర్ణపాక అనసూర్య, రామారావు, గుమ్మడి ఎర్రయ్య, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మెదక్ రూరల్ పరిధిలోని అవుసులపల్లిలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం.





- అత్యవసర సమయాల్లో డయల్ 112వినియోగించాలి. దుర్వినియోగం చేయొద్దు. • 90 మంది పోలీసులతో తనిఖీలు 75 వాహనాలు స్వాధీనం. • నార్కోటిక్ డాగ్ జూబి, ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో ప్రత్యేక తనిఖీలు. • చిన్న దూరమైనా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) :నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవుసులపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో 90 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 69 ద్విచక్ర వాహనాలు, 2 బొలెరోలు, 4 ఆటోలను కలిపి మొత్తం 75 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోవద్దని,ఓటీపీలు, బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల మరణాలకు హెల్మెట్ ధరించకపోవడం ప్రధాన కారణాల్లో ఒకటని తెలిపారు.చిన్న దూరమైనా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ స్ట్రాప్ బిగించుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్ బాలిక అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకున్నప్పటికీ పోక్సో చట్టం ప్రకారం నేరమేనని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాలికల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అత్యవసర సమయాల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112కు కాల్ చేయాలని,ఈ సేవలను అనవసరంగా దుర్వినియోగం చేయరాదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వి పి ఓ ఏఎస్ఐ విఠల్ సేవలు అందిస్తారని పేర్కొన్నారు. నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ఉనికిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్ ద్వారా వేలిముద్రలను పరిశీలించి పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించడం పోలీసుల ఉద్దేశం కాదని, ప్రజల భద్రత,నేరాల నియంత్రణ కోసమే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు.నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ ప్రసన్న కుమార్,సీఐలు మహేష్, కృష్ణమూర్తి,ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు ప్రభుత్వ ఆర్థిక భరోసా

- కొండ్రు రవీందర్‌కు రూ.2.50 లక్షల ఎల్ఓసీ.
- పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, నవంబర్ 07(జనసంఘర్షణ): అశ్వాపురం మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన కొండ్రు రవీందర్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసీ,లెటర్ ఆఫ్ క్రెడిట్,ను పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. వైద్య ఖర్చుల కారణంగా ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొండ్రు రవీందర్‌కు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీ ద్వారా వైద్య చికిత్సకు ఆర్థికంగా తోడ్పాటు లభించనుందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండ్రు రవీందర్ కుటుంబ సభ్యులు వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌నుమర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఉపసభాపతి పద్మ దేవేందర్‌రెడ్డి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మాజీ ఉపసభాపతి పద్మ దేవేందర్‌రెడ్డి శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.అనంతరం రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ కుమార్తె రోషిణి వివాహ ఆహ్వాన పత్రికను కేటీఆర్‌కు అందజేశారు.రోషిణి వివాహం గిరీష్‌గౌడ్‌తో నవంబర్15న హైదరాబాద్‌లోని మేడ్చల్ మండలం మునీరాబాద్‌లో గల అద్వయ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది.ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, రామాయంపేట మాజీ ఎంపీపీ పుట్టి యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగ నరేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ టూరిజం పై సమగ్ర ప్రణాళిక.



మూడవ విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ ప్రతిమా సింగ్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా టూరిజం పై సమగ్ర ప్రణాళికలు చేసి టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా మూడవ రెండో విడత అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా గతంలో మొదటి,రెండవ విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న తుది నిర్ణయాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం పై సమగ్రమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, మూడవ విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు సలహాలు సూచనలు తీసుకుంటూ మెదక్ పర్యాటక శోభ సంతరించుకునేలా ప్రణాళిక బద్ధంగా ప్రణాళికలు చేయాలన్నారు.మెదక్ జిల్లా టూరిజం పై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఖిల్లా దగ్గర బారికేడింగ్ ఏర్పాటు చేసి,టికెట్ కౌంటర్, గైడ్ , సెక్యూరిటీ నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు.ఏడుపాయల ఆలయ కాటేజీల కోసం భూ పరిశీలన చేయాలన్నారు. మెదక్ ఖిల్లా దగ్గర సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి సాయంత్రం వేళలలో పర్యాటకులకు కనువిందు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టూరిజం అదనపు కలెక్టర్ నగేష్, టూరిజం అభివృద్ధి అధికారి జెడ్పిసిఓ ఎల్లయ్య,టూరిజం కార్పొరేషన్ డి.ఈ శ్రీశైలం,డి పి ఆర్ వో రామచంద్ర రాజు,ఈ డియం సందీప్,ఏడుపాయల ఈ వో వీరేశం మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డి తల్లి బాలమణి గారిని పరామర్శించిన పద్మ దేవేందర్‌రెడ్డి.

గుండెకు శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకుని పరామర్శ ఆరోగ్య పరిస్థితిపై ఆరా.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మాజీ ఉపసభాపతి పద్మ దేవేందర్‌రెడ్డి తన మాజీ వ్యక్తిగత కార్యదర్శి, ప్రస్తుతం శాసనమండలి ప్రతిపక్ష నేత కార్యాలయ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తల్లి బాలమణి గారిని పరామర్శించారు. బాలమణి గారికి ఇటీవల యశోద ఆసుపత్రిలో గుండె సంబంధిత శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న పద్మ దేవేందర్‌రెడ్డి శనివారం ఈసీఐఎల్ పరిధిలోని కుషాయిగూడలో ఉన్న వారి నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా బాలమణి గారిని ఆప్యాయంగా పలకరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.శస్త్రచికిత్స అనంతరం ప్రస్తుతం ఎలా ఉన్నారని, వైద్యులు సూచించిన మందులు మరియు చికిత్స, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ మనోధైర్యంతో ఉండాలని సూచించారు.తన వద్ద గతంలో వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డి కుటుంబంపై ఉన్న ఆత్మీయతతో పద్మ దేవేందర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం కుటుంబ సభ్యులకు సంతోషాన్ని కలిగించింది.ఈ పరామర్శ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ): జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం,వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

రఘునందన్ యాదవ్ ను అభినందించిన మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



ఇల్లందు ప్రతినిధి, నవంబర్ 7,(జన సంఘర్షణ): తెలంగాణ రాష్ట్ర యాదవ ఫెడరేషన్ చైర్మన్ రఘునందన్ యాదవ్ ను హైదరాబాదులోని వారి స్వగృహంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ సభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు తెలంగాణ రాష్ట్రయాదవ ఫెడరేషన్ చైర్మన్ గా నియమితులైన రఘునందన్ యాదవ్ ను అభినందించి, పుష్పగుచ్ఛ మందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు గౌరవంగా కులవృత్తి పరంగా గతంలో ఎన్నడూ లేని విధంగా యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. యాదవ్ ల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు సంవత్సరములు గడించినప్పటికీ ఎలాంటి పథకాలు ప్రకటించకపోవడం, జనాభాపరంగా చట్టసభలలో యాదవ్ ప్రజా ప్రతినిధులు లేకపోవడం దురదృష్టకరమనిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి యాదవ్ లు కీలకపాత్ర వహించారని, ఎన్నికలలో చేసిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని, కోకాపేటలోని యాదవ్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని అన్నారు. యాదవ్ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ, జిల్లాస్థాయిలో డిసిసిబి చైర్మన్, జడ్పీ చైర్మన్ లు గా యాదవ్ లకు అవకాశం ఇవ్వాలని మల్లి బాబు యాదవ్ కోరారు. యాదవ్ ల కొరకు ప్రత్యేక పథకాలను చేపట్టాలని, ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, దీనిపై వారు వెంటనే స్పందించి యాదవ్ లు మా పార్టీకి ఆయువు పట్టులాంటి వారని , కొద్దికాలంలో యాదవ్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రకటించనున్నట్లుగా హామీ ఇచ్చారని రఘునందన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ డైరెక్టర్ మల్లికార్జున్ తుప్పాతి, రవి,పోట్లపల్లి సాయికృష్ణ , ఉరబిండి వెంకన్న , దేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ మీట్‌లో మెరిసిన మెదక్ మహిళ కానిస్టేబుల్లు.



హ్యాండ్‌బాల్,ఖోఖోలో కాంస్య పతకాలు. క్రీడాకారిణులకు ఎస్పీ సన్మానం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మెదక్,వరంగల్‌లో నిర్వహించిన 5వ స్టేట్ మీట్ క్రీడా పోటీల్లో మెదక్ జిల్లాకు చెందిన ఐదుగురు మహిళ కానిస్టేబుల్లు సత్తాచాటారు. రాజన్న సిరిసిల్ల జోన్ జట్టు తరఫున హ్యాండ్‌బాల్, ఖోఖో పోటీల్లో పాల్గొని కాంస్య పతకాలు సాధించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు క్రీడాకారిణులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పతకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులను ఈ సందర్భంగా అభినందించారు.

ఎల్ నినో ప్రభావం పశువుల పై పడకుండా అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : ఎల్ నినో ప్రభావం పశువులపై పడకుండా చూసేందుకు రక్షణా చర్యలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో పశుసంవర్ధక శాఖ అధికారులతో ఎల్ నినో ప్రభావం పశువులపై పడకుండా చూసేందుకు రక్షణ చర్యలు,భారత్ పశుధన్ యాప్ ఉపయోగం సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఎల్ -నినో ప్రభావం పశుసంవర్ధక రంగానికి పడకుండా రక్షణ చర్యలుపటిష్టంగా తీసుకుంటున్నామన్నారు జిల్లాలో 67 పశువైద్యశాలలు ఉన్నాయని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 12 నవంబర్ నుంచి 11డిసెంబర్ వరకు గాలికుంటు వ్యాధి టీకాలను పశువులకుఅందిస్తున్నామన్నారు.ఎల్ నినో వల్ల వర్షాలు తగ్గి పశుగ్రాస కొరత ఏర్పడే ప్రమాదం ఉంది,పశువులకు తాగునీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జిల్లాలో సమగ్ర పశు వైద్య సేవలే లక్ష్యంగాపనిచేయలన్నారు.కరువు మరియు అధిక ఉష్ణోగ్రతల నుంచి పశు సంపదను కాపాడేందుకు మండల స్థాయి సమన్వయ కమిటీల ద్వారా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.పశు గ్రాస కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున, ఉపాధి హామీ పథకం ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద ప్రైవేట్ భూముల్లో పశుగ్రాస సాగునుప్రోత్సహించాలన్నారు. ఎండుగడ్డి నిల్వలను ముందే సమకూర్చుకోవాలని రైతులకు అవగాహనకల్పించాలన్నారు.ఎండ తీవ్రతకు పశువులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా రోజుకు 40 నుండి 60 లీటర్ల స్వచ్ఛమైన తాగునీటి అందించాలన్నారు నీటిఎద్దడి రాకుండా గ్రామ పంచాయతీల పరిధిలోని చిన్న నీటిపారుదల చెరువులను, కుంటలను గుర్తించి వాటిలో నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరంపాడి రైతులకు మరియు పశుసంవర్ధక రంగానికి డిగ్రీ డిజిటల్ విప్లవం “భారత్ పశుధన్” యాప్ సేవలు ప్రారంభం కాబడ్డాయన్నారు. దేశవ్యాప్తంగా పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ రంగాన్ని బలోపేతం చేయడానికి, కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ డి ఎల్ ఎం) కింద అత్యంత ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి వచ్చిందని పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి, మరియు ఉత్పాదకతను ఒకే డిజిటల్ పరిధిలోకి తీసుకురావడమే ఈ వినూత్న వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశం. అని పేర్కొన్నారు.పాడి రైతులు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా లభించే ఈ “భారత్ పశుధన్” యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అని చెప్పారు. రైతులు తమ ఆధార్ నంబర్ మరియు మొబైల్ నంబర్ ద్వారా యాప్‌లో నమోదు చేసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు.పాడి రైతులందరూ ఈ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకొని తమ పశువుల ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా ఆదిత్య వర్మ, జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,విజయ డైరీ, డిడి కె రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ మెదక్ మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్,నాగరాజు,పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్స్,పశువైద్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందులో దొంగల ముఠా అరెస్ట్





రూ,27 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజ్

ఇల్లందు ప్రతినిధి, నవంబర్ 7, (జన సంఘర్షణ): ఊరికి వెళ్లే ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి మొత్తం 27.51 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. ఇల్లందు పట్టణ పరిధిలో గత కొంతకాలంగా జరుగుతున్న వరస ఇళ్ల దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారణలో భాగంగా ఇల్లందు జేకే కాలనీ, సుభాష్ నగర్, ఆజాద్ నగర్, వెంగళరావు నగర్ తదితర ప్రాంతాల మొత్తం 10 ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో లోద్ విశాల్ కుమార్, గౌతమ్ లోద్, కోరి కళ్యాణ్ ఉన్నారు. విరు ఇల్లందులోని 14,15వ నెంబర్ బస్తీలకు చెందిన వారిగా పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన ఇద్దరిలో పీజీ చదివినట్లు ఈజీ మనకి అలవాటు పడి, దొంగతనాలకు పాల్పడ్డట్టు పేర్కొన్నారు. నిందితుల నుంచి బంగారం 165 గ్రాములు, దీని విలువ సుమారు రూ,23.10 లక్షలు, వెండి 2 కిలోల 205 గ్రాములు, దీని విలువ సుమారు రూ, 4. 41 లక్షలుగా తెలిపారు. వీటితో పాటు ఒక ల్యాప్ టాప్, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ రూ, 27,51,000 గా వెల్లడించారు. పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అలాగే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన క్రైమ్ కానిస్టేబుల్ రవికుమార్ చేసిన కృషికి గాను రివార్డు అందజేశారు. సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. ప్రెస్ మీట్ లో డిఎస్పి వెంకన్నబాబు, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు,కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు.. లబ్ధిదారుల ఇళ్లలో పండుగ సందడి!!

నవంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమం.. పూర్తయిన ప్రతి ఇంటిలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ఆదేశం!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / నవంబర్ 7 (జన సంఘర్షణ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతున్న నేపథ్యంలో, లబ్ధిదారుల ఇళ్లలో ఈ నెల 8వ తేదీన ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...!! ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో దీపాలు వెలిగించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య దీపావళి వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 16,163 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పూర్తయిన ప్రతి ఇంటిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

లబ్ధిదారుల ఇళ్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు: పూర్తయిన ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ అనే గుర్తుతో పాటు లబ్ధిదారుని పేరు, ఇంటి సంఖ్య, మంజూరు చేసిన సంవత్సరం, ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయం వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు ప్రమిదలతో దీపాలు వెలిగించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.

లబ్ధిదారుల ఇళ్లకు ప్రజాప్రతినిధుల సందర్శన: ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సహకారంతో సొంతింటిని నిర్మించుకున్న పేద కుటుంబాలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకోవాలని పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం: ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే సమయంలో ఇందిరమ్మ ఇళ్లు మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి , అనే హ్యాష్‌ట్యాగ్‌లను తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమంలో..!! ఉత్సాహంగా పాల్గొని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరిన ఆనందాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కోరారు. సొంతింటి గడపపై దీపాల వెలుగులు.!!. పేద కుటుంబాల జీవితాల్లో ఆనందాల దీపావళి నింపడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

- ఈ ఏడాది వరి సాగుకు దూరంగా ఉండాలి.
- తాగునీరు, పశువుల అవసరాలకే తాలిపేరు ప్రాజెక్టు నీటిని వినియోగించుకోవాలి
- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతిపత్రం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, నవంబర్ 07(జనసంఘర్షణ): భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని కలిసి ప్రాజెక్టు నీటి వినియోగం, సాగునీటి పరిస్థితులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, తాలిపేరు ప్రాజెక్టు పరిధిలో ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేపట్టకూడదని ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత ప్రతినిధులు సూచించారు. వరి సాగు చేపడితే నీటి కొరత ఏర్పడి ఇతర పంటలకు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం తాలిపేరు ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిని కేవలం తాగునీటి అవసరాలకు, పశువుల తాగునీటికి, పశు గ్రాసం సాగు అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. నీటిని పొదుపుగా వాడుకుంటూ భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి సమస్యలను నివారించేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో జానీ, చర్ల తిరుపతి, భాగ్యరాజు రాథోడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రత్యామ్నాయ సాంస్కృత, వినోదాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పూర్వ విద్యారుల సన్నాహక సమావేశం



ఇల్లందు ప్రతినిధి, నవంబర్ 7, (జన సంఘర్షణ): ఇల్లందు మండల 21 పిట్ తిలక్ నగర్ వేమూరి రాజు ఎస్టేట్ ప్రాంగణంలో శనివారం ఏర్పాటుచేసిన 21 పిట్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ద్వితీయ మహా సమ్మేళన కార్యక్రమానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణకు 21 హై స్కూల్ లో 88,89 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి కార్యక్రమ నిర్వహణ బాధ్యుడు కారం అశోక్ 3 లక్షల రూపాయల బారి విరాళానాన్ని నిర్వహణ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, డిసెంబర్ 20 21 తేదీలలో సమావేశ నిర్వహణ ఖరారు చేస్తూ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లను, కమిటీ నిర్వాహకులు బాధ్యతలు తీసుకోవాలని భారీ కార్యక్రమం కాబట్టి ఏ ఒక్కరి మీద బాధ్యత పెట్టకుండా అందరూ సమిష్టిగా కృషిచేసి మొదటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం 2021 వ సంవత్సరంలో రాష్ట్రంలోనే ఏ స్కూల్లో జరగని విధంగా 1962వ సంవత్సరం టెన్త్ బ్యాచి నుండి 2000 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపురూప కలయికతో ఆనాటి గురువులనుసన్మానించుకొని,వారిఆశీర్వచ నాలుతీసుకున్నటువంటి కార్యక్రమాన్ని నెమరు వేసుకుంటూ, డిసెంబర్ 21,22 2026 సంవత్సరపు కార్యక్రమానికి శనివారం నాంది పలికారు.కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి పూర్వ విద్యార్థుల కమిటీ ముందుంటుందని, ప్రతి ఒక్కరూబాధ్యతాయుతంగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారం అశోక్, మంచాల వెంకటేశ్వర్లు,గుగ్గిళ్ళ యాదగిరి, అబ్దుల్ నబీ,బుల్లెద్దుల ప్రభాకర్, గూగులోతు కృష్ణ, ఆనంద్, తాహెర్ భాయ్, గుడిపల్లి భాస్కర్, మంచాల సుధాకర్, వేమూరి నాగరాజు, ఆలంరాఘవేంద్రరావు, ఈసారపు క్రీస్తుదాసు, శ్రీనివాసరావు, జై భారత్ వీరన్న, తిరుమలరావు, రొంపేడు వీర మోహన్, ప్రసన్న, మిడిదొడ్డి తిరుపతి, ఇర్షాద్, ఎలక లక్ష్మి, జాడి వెంకట్రావు, కాసిం, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యం.. రాజకీయాల్లో మోరీల్ శ్రీనివాస్ కొత్త ప్రస్థానం



- కరోనా కష్టకాలంలో పేదలకు అండగా నిలిచిన సేవా హస్తం.. బాన్సువాడ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ..!!
- బీఆర్ఎస్ అధిష్ఠానం అవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత చేరువగా సేవ చేస్తా..
- కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడటమే నా ఆకాంక్ష: ప్రముఖ వ్యాపారవేత్త మోరీల్ శ్రీనివాస్..!!



పోషిస్తూ



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో , నవంబర్ 7 , జన సంఘర్షణ : ప్రజాసేవే పరమావధిగా, ప్రజల కష్టసుఖాల్లో...!! భాగస్వామిగా ఉంటూ రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నారు బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ నాయకుడు మోరీల్ శ్రీనివాస్. వ్యాపార రంగంలో కొనసాగుతూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో తన వంతు పాత్ర ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో, స్థానిక ప్రజల్లో ఆయన రాజకీయ ప్రస్థానంపై చర్చ మొదలైంది.

కరోనా కష్టకాలంలో సేవా కార్యక్రమాలు : నాలుగేళ్ల క్రితం కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న రోజులను ఇప్పటికీ పలువురు గుర్తుచేసుకుంటున్నారు. ఆ సమయంలో పేద, నిరుపేద కుటుంబాలకు తన వంతుగా నిత్యావసర సరుకులు, బియ్యం బస్తాలు అందిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలిచినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కష్టకాలంలో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా మోరీల్ శ్రీనివాస్ పలువురి దృష్టిని ఆకర్షించారని చెబుతున్నారు.

ప్రజల మధ్య ఉండే నాయకత్వమే కావాలంటున్న స్థానికులు : ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం ఉండాలని బాన్సువాడ నియోజకవర్గంలోని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మోరీల్ శ్రీనివాస్ రాజకీయాల్లో చురుకుగా ముందుకు రావడంపై కొందరు స్థానికులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ, ప్రజా సమస్యలపై మరింత చొరవ చూపాలని

కోరుకుంటున్నారు.

టికెట్ ఇస్తే ప్రజాసేవకు అంకితమవుతా : బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం తనకు అవకాశం కల్పించి పార్టీ బీఫామ్ ఇస్తే, బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవ చేస్తానని మోరీల్ శ్రీనివాస్ తన ఆకాంక్షను వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రజలు తనపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన బాధ్యతగా భావిస్తానని పేర్కొన్నారు. పదవులు ఆశించడం కంటే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ వారి మధ్య ఉండటమే తనకు ముఖ్యమని వెల్లడించారు.

కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం : తెలంగాణ రాష్ట్ర సాధన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంపై తనకు విశ్వాసం ఉందని మోరీల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలన్నది తన ఆకాంక్ష అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని చెప్పారు.

ప్రజల నమ్మకమే తనకు కొండంత బలం : బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో అండగా నిలవాలన్నదే తన ముందున్న లక్ష్యమని మోరీల్ శ్రీనివాస్ తెలిపారు. రాజకీయాల్లో అవకాశం వచ్చినా, రాకపోయినా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కరోనా..!! సమయంలో అందించిన సహాయాన్ని గుర్తుచేసుకుంటున్న స్థానికులు, భవిష్యత్తులోనూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నారు. బాన్సువాడ రాజకీయాల్లో ఆయన తదుపరి అడుగులు ఎలా ఉండబోతున్నాయి? పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది? అన్న అంశాలు ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రజల మధ్య ఉండాలి.. ప్రజల సమస్యలు వినాలి.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి...!! అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న మోరీల్ శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానం బాన్సువాడలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

తూప్రాన్ మున్సిపాలిటీ వెంచర్లపై సమగ్ర విచారణ చేపట్టాలి!

మెదక్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లెబోయిన మహేశ్ యాదవ్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వెంచర్లపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లెబోయిన మహేశ్ యాదవ్ ఫిర్యాదు చేశారు.తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వెంచర్లకు సంబంధించిన అనుమతులు, లేఅవుట్ నిబంధనలు, రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.అనుమతులు లేకుండా లేదా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు నిర్వహిస్తున్నారా అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు బొల్లెబోయిన మహేశ్ యాదవ్ తెలిపారు.

ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో నూతన కార్డులు పంపిణీ చేయడం జరిగింది.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో శనివారం నూతనంగా ప్రభుత్వం పంపిణీ చేసిన దేశం కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానేగళ్ళ రామకృష్ణయ్య, ఉపసర్పంచ్ మడూరి మహేష్ గ్రామ కాంగ్రెస్‌అధ్యక్షుడు,నరస గల పౌలు,బేకుమట్ల సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ సుంకరి రవి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బేగరి ప్రవీణ్,వార్డ్ మెంబర్లు బండమిదిరాజు,నరసగళ్ళ సాల్మన్,రాగుల నర్సింలు,పల్లె రాజు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

విద్యార్థుల్లో సేవాభావం క్రమశిక్షణ అలవర్చాలి.

- స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో నాయకత్వ లక్షణాల అభివృద్ధి.
- నిజాంపేట ఎంఈఓ యాదగిరి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా నిజాంపేట విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం,క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని నిజాంపేట మండల విద్యాధికారి యాదగిరి అన్నారు.భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 77వ ఫౌండేషన్ డే సందర్భంగారామాయంపేటలోని నిజాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనాలని సూచించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమయపాలన,సేవా దృక్పథం,బాధ్యతాయుతమైన ప్రవర్తన అలవడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి రాణి,మెదక్ జిల్లా గైడ్స్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజేషన్ కమిషనర్ జ్యోత్స్న, స్కౌట్ కెప్టెన్ జ్యోత్స్న, సునీత, విలియమ్స్ ట్రూప్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు తహసిల్దార్ మెదక్ లక్ష్మణ్ బాబు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ), హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సర్-2026 కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణ పరిధిలోని ఓటర్ల జాబితాను పునఃపరిశీలించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నెం.141 మరియు 143 పరిధిలో సంబంధిత బి ఎల్ ఓ లు ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ. (గైర్హాజరు): ఓటరు నివాసంలో లేని పరిస్థితులను పరిశీలించడం జరిగిందని, (చిరునామా మార్పు): శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాలను నిర్ధారించడం కూడా జరిగిందన్నారు. (మరణించినవారు): మరణించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించడం తో పాటు (డూప్లికేట్ ఓటర్లు): ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించడం. అదేవిధంగా,అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, వాటిని పూర్తిచేసి తిరిగి బి ఎల్ ఓ లకు అందజేయాలని తహసిల్దార్ సూచించారు.సర్-2026 ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో పారదర్శకత, ఖచ్చితత్వం మరియు అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ ఇంటింటి పునఃపరిశీలన కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, నవంబర్ 07(జనసంఘర్షణ): భద్రాచలం పట్టణంలోని రైతు వేదిక వద్ద ఈరోజు భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన 36 చెక్కులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అందజేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ , వార్డు సభ్యులు, ఎమ్మార్వో రవికుమార్ , మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్



ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, నవంబర్ 07(జనసంఘర్షణ): బీసీ సంఘాల ఆత్మగౌరవ భవనాలకు. 88. 50 కోట్ల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలియజేసిన వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆత్మగౌరవ భవనాలతో పాటు బీసీలకు విద్య ఉద్యోగ అవకాశాలు మరియు రాజకీయ రంగంలో బీసీలకు అవకాశాలు కల్పిస్తూ బీసీలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 90% సబ్సిడీ రుణాలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్రంలో వెనకబడి ఉన్నటువంటి బీసీ కులాలను అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నందున బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు .

తెలంగాణలో బియ్యం ధరలకు కళ్లెం...

- కిలోకు రూ.66 నుంచి రూ.79 వరకు గరిష్ఠ ధరలు ఫిక్స్..
- తెలంగాణలో బియ్యం ధరలపై పౌరసరఫరాల శాఖ కీలక నిర్ణయం సుకుంది...
- మూడు రకాల బియ్యానికి గరిష్ఠ రిటైల్ ధరలు (వీ=్రా) నిర్ణయించింది...



జన సంఘర్షణ : కిలో బియ్యం గరిష్ఠ ధరలు.. ధీూ / ఖచీవీ -- రూ.66 =చీ= / తెలంగాణ సోనా -- రూ.74 ఎమీ / జీూ= -- రూ.79 26 కిలోల ప్యాకెట్లపై నిర్ణయించిన వీ=్రా తప్పనిసరిగా ముద్రించాలని మిల్లర్లు,వ్యాపారులకు ఆదేశాలు జారీ చేసింది.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 5 వరకు నిర్వహించిన తనిఖీల్లో ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ 1,141 తనిఖీలు చేసి 55 కేసులు నమోదు చేసింది... వీటిలో 35 క్రిమినల్ కేసులు ఉన్నాయి... లీగల్ మెట్రాలజీ శాఖ 1,545 తనిఖీలు చేసి 280 కేసులు నమోదు చేసింది.... 26 కిలోలుగా లేబుల్ వేసి 25 కిలోల బియ్యం విక్రయించడం, అసలు ధరపై ఎక్కువ ధరల స్టిక్కర్లు అతికించడం, పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, +ూా,ఖీూూా× అనుమతులు లేకుండా వ్యాపారం చేయడం వంటి ఉల్లంఘనలు గుర్తించారు.. పదేపదే తప్పులకు పాల్పడే వారిపై ్రాణ చట్టంతో పాటు ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్,దీమీ కింద చర్యలకు అధికారులు సిద్ధమవుతున్నారు...

బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోసేవా కార్యక్రమం..!!

- బోధన్ ఏకచక్ర గోశాలకు 130 గడ్డికట్టల పశుగ్రాసం అందజేత..!!
- సుమారు రూ.4 వేల విలువైన పశు గ్రాసాన్ని పంపిన లయన్ కొట్టూరి హన్మండ్లు సెట్..!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, నవంబర్ 7 , జన సంఘర్షణ : నమస్కారం.. జై శ్రీరామ్.. జై గోమాత!! మూగజీవాల పట్ల ప్రేమ, గోమాత పట్ల భక్తి, సేవాభావంతో భీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోసేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్కూర్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు లయన్ కొట్టూరి హన్మండ్లు సెట్ తన వంతు సహాయంగా బోధన్‌లోని ఏకచక్ర గోశాలకు సుమారు రూ.4 వేల విలువైన 130 గడ్డికట్టల పశుగ్రాసాన్ని అందజేశారు.

మూగజీవాల సేవే మానవత్వానికి ప్రతీక : ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతాలే రమేష్ మాట్లాడుతూ.. మూగజీవాలకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, వాటికి ఆహారం అందించడం ద్వారా మనలోని మానవత్వాన్ని చాటుకోవచ్చని అన్నారు. గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. గోశాలల్లో..!! ఉన్న పశువులకు పశుగ్రాసం అందించేందుకు దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావాలని కోరారు. ఒక్కొక్కరు తమకు చేతనైన సహాయం అందిస్తే మూగజీవాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

సేవా కార్యక్రమంలో పాల్గొన్నవారు : ఈ గోసేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతాలే రమేష్, సీనియర్ సభ్యుడు లయన్ కొట్టూరి హన్మండ్లు సెట్, గ్రామ యువకులు పెంకి రమేష్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. మూగజీవాలకు ఆహారం అందిస్తూ..!! గోసేవలో భాగస్వాములైన దాతలను పలువురు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఎజై గోమాత.!!. జై సేవాభావం!. సంఘీభావం తెలిపారు.

మెదక్ పట్టణ అభివృద్ధికి రూ.9.11 కోట్లతో భారీ నిధులు.





- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.
- రహదారులు,డ్రైనేజీలు, పార్కులు, జంక్షన్ల ఆధునీకరణకు ప్రాధాన్యత
- మెదక్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జన సంఘర్షణ) : మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.9.11 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో రహదారులు, సీసీ డ్రైనేజీలు, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం తదితర పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధి తన ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

జంక్షన్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత: మెదక్ పట్టణంలోని ధ్యాన్ చంద్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధికి ఎస్డిఎఫ్ నిధుల నుంచి రూ.80 లక్షలు, అంబేద్కర్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించి పనులు చేపడుతున్నారు.ఈ రెండు ప్రధాన కూడళ్లను ఆధునికంగా అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ నిర్వహణ మెరుగుపడటంతో పాటు పట్టణానికి మరింత అందం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ట్యేడియం రోడ్డులోని ధ్యాన్ చంద్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధి పనులు పట్టణ మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహదపడతాయని తెలిపారు.

పార్కుల అభివృద్ధితో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం: వార్డు 18 పరిధిలోని టీచర్స్ కాలనీ పార్కును చిల్డ్రన్ పార్క్‌గా,ప్రకృతి వనంగా అభివృద్ధి చేయడంతో పాటు అమరవీరుల స్థూపం పరిసరాలను మెరుగుపరిచేందుకు రూ.35 లక్షలు కేటాయించారు. అదేవిధంగా వార్డు 8 పరిధిలోని పాత చిల్డ్రన్ పార్క్ అభివృద్ధికి రూ.1.65 కోట్లు వెచ్చించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పిల్లలకు ఆటవిడుపు ప్రదేశాలు, వృద్ధులకు విశ్రాంతి కేంద్రాలు, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం, పార్కులను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు : పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశారు. వార్డు 2లోని గాంధీ చౌక్ పరిధిలో సీసీ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి రూ.45 లక్షలు, వార్డు 3లోని ఔసులపల్లిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు రూ.30 లక్షలు, వార్డు 1లోని ఔరంగాబాద్ విలీన గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించారు.వార్డు 17లోని సుభాష్ కాలనీ, అంగన్‌వాడీ పాఠశాల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు, వార్డు 6లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డు నుంచి =ుదీ రోడ్డు మీదుగా సాయిబాబా గుడి వరకు రహదారి అభివృద్ధికి రూ.60 లక్షలు వెచ్చించనున్నారు. వార్డు 20లో ఫారెస్ట్ కార్యాలయం ఎదురుగా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25 లక్షలు, వార్డు 7, 8 పరిధిలో న్యూ హైస్కూల్ ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.45 లక్షలు కేటాయించారు. వార్డు 32లో పిట్లంబేస్ రోడ్డు, హనుమాన్ టెంపుల్ పరిసరాల్లో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు నిత్యం ప్రయాణించే రహదారులు నాణ్యతతో నిర్మించడంతో పాటు వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రతి కాలనీకి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

స్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక నిధులు: వార్డు 19లోని బొక్కలయ్య స్మశానవాటిక అభివృద్ధికి రూ.30 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో సీటింగ్ సదుపాయాలు, మొక్కల పెంపకం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నారు.అదేవిధంగా వార్డు 14లోని నవాపేట్ ప్రాంతంలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుంచి ఎల్ఐసి కార్యాలయం మీదుగా గిద్దకట్ట స్మశానవాటిక వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.90 లక్షలు కేటాయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,స్మశానవాటికలు కూడా పట్టణ మౌలిక సదుపాయాల్లో ముఖ్యమైన భాగమని, ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు గౌరవప్రదమైన వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణంతో వర్షపు నీటి సమస్యకు పరిష్కారం: వార్డు 10 పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి వీచీ= కెనాల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికిప్రాధాన్యతనిచ్చారు. ఈ పనులను రెండు దశల్లో చేపట్టనున్నారు. ఫేజ్-× పనులకు రూ.63.50 లక్షలు, ఫేజ్-××× పనులకు రూ.42.50 లక్షలు కేటాయించారు. వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలవడం, కాలనీల్లోకి వర్షపు నీరు చేరడం వంటి సమస్యలను తగ్గించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో శాస్త్రీయమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

వార్డు 15లో రూ.60 లక్షలతో డ్రైనేజీలు, రోడ్లు : వార్డు 15 పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ డ్రైనేజీలు, స్లాబ్‌లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రూ.60 లక్షల నిధులు కేటాయించారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలతో పాటు మురుగునీటి పారుదల సమస్యలకు పరిష్కారం లభించనుంది.

వార్డు 14 నవాపేట్‌లో రూ.90 లక్షలతో సీసీ రోడ్డు : నవాపేట్ ప్రాంతంలో సబ్‌సెంటర్ సమీపంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుంచి ఎల్ఐసి కార్యాలయం మీదుగా గిద్దకట్ట స్మశానవాటిక వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.90 లక్షలు కేటాయించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్మశానవాటికకు వెళ్లే మార్గం కూడా మెరుగుపడనుంది.

మెదక్ అభివృద్ధికి నిరంతర కృషి. : మెదక్ పట్టణాన్ని కేవలం రహదారులు, డ్రైనేజీలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్కులు, రహదారులు, డ్రైనేజీలు, జంక్షన్లు, స్మశానవాటికలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. చేపట్టిన ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు సూచనలు చేస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా మెదక్ పట్టణానికి మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకువచ్చి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

కోట్లాది రూపాయల నిధులతో మెదక్ పట్టణ రూపురేఖలు మార్చే దిశగా చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పట్టణ ప్రగతికి కీలకంగా నిలవనున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మెదక్ మున్సిపల్ శ్రీమతి కానుగు రాధిక భూపతి రాజు,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు యం గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ మండల ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- మూడు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.60 లక్షల నిధులు మంజూరు
- విద్యారంగ అభివృద్ధికి కేంద్రం చేయూత.. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 7/(జన సంఘర్షణ) : పోతంగల్ మండల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే లక్ష్యంతో పోతంగల్ మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలకు మొత్తం రూ.60 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఎదీ+- =ూవీ+ పథకం కింద ఈ నిధులు కేటాయించడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిధుల కేటాయింపుతో పాఠశాలల్లో అవసరమైన..! మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమం కానుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావడానికి ఈ నిధులు దోహదపడనున్నాయి.

మూడు పాఠశాలలకు నిధుల కేటాయింపు ఇలా : 1. టాక్లి గ్రామం వీ్రూా ప్రభుత్వ.. ప్రాథమిక పాఠశాలకు -- రూ.15 లక్షలు 2. పోతంగల్ స్నూూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు -- రూ.30 లక్షలు 3. పోతంగల్ వీ్రూా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు -- రూ.15 లక్షలు.

మొత్తం నిధుల కేటాయింపు -- రూ.60 లక్షలు : ఈ సందర్భంగా పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు మాట్లాడుతూ...!! ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారి చదువులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు బలోపేతం అయితే విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ..! పాఠశాలలే ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబాట చూపిస్తున్నాయని, అలాంటి పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలల్లో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పోతంగల్ మండలంలోని మూడు.!! ప్రభుత్వ పాఠశాలలకు రూ.60 లక్షల నిధులు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు తెలిపారు.



విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధులు! ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం అనేది కేవలం భవనాల అభివృద్ధి మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్య అందించేందుకు వేసే పునాది. ఈ రూ.60 లక్షల నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు సద్వినియోగం కావాలని, విద్యార్థులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

బోధన్‌లో కలకలం.. హోటల్‌లోకి దూసుకెళ్లిన వడ్ల లోడ్ లారీ





బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన లారీ.. రెండు బైకులు ధ్వంసం.. తృటిలో తప్పిన పెను ప్రమాదం!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ నవంబర్ 7 (జన సంఘర్షణ): బోధన్ పట్టణంలోని బైపాస్ వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వడ్ల లోడుతో వెళ్తున్న ఓ లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న హోటల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....! వడ్ల లోడుతో వెళ్తున్న లారీ బోధన్ బైపాస్ వద్దకు చేరుకోగానే బ్రేకులు పనిచేయకపోవడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో లారీ వేగంగా వెళ్లి పక్కనే ఉన్న హోటల్‌లోకి దూసుకెళ్లింది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో ..!!లిఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లారీ ఢీకొనడంతో అక్కడ ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి.

తృటిలో తప్పిన ప్రాణనష్టం: లారీ హోటల్‌లోకి దూసుకెళ్లిన ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదంలో ఆస్తి నష్టం జరిగినప్పటికీ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో అందరూ ఊరట చెందారు.



దీపావళి పేరుతో సైబర్ మోసం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!!

- ప్రతి ఒక్కరికీ రూ.2,000 ఇస్తామంటూ సోషల్ మీడియాలో నకిలీ లింకుల ప్రచారం..!!
- అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దు.. ఇతరులకు షేర్ చేయవద్దు: బోధన్ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరిక..!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 7/(జన సంఘర్షణ) : దీపావళి పండుగను ఆసరాగా చేసుకొని సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారని బోధన్ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ ప్రజలను హెచ్చరించారు. దీపావళి సందర్భంగా ప్రతి ఒక్కరికీ రూ.2,000 ఆర్థిక సహాయం అందిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అనుమానాస్పద లింకులను ఎవరూ నమ్మవద్దని సూచించారు. ఈ లింకులకు సంబంధిత సంస్థ అధికారిక..!! వెబ్‌సైట్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇలాంటి లింకులపై క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరి ఖాతాల్లోని నగదు చోరీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు : 1,గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులపై క్లిక్ చేయవద్దు. 2,ఉచిత నగదు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాలను నమ్మవద్దు...! 3,బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్ నంబర్లను ఎవరికీ చెప్పవద్దు. 4,అనుమానాస్పద లింకులను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు. 5,అధికారిక సమాచారం కోసం సంబంధిత సంస్థల వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలి. పండుగల సమయంలో సైబర్ నేరగాళ్లు..! ప్రజల ఆశలను ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యత...!!. సైబర్ మోసాల పట్ల అవగాహనతోనే ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.



కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ రక్షణ సేనలోకి బోధన్ యువకులు

- వడ్ల సతీష్ చారి ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు, వివిధ సంఘాల సభ్యుల చేరిక..!!
- హైదరాబాద్‌లోని నివాసంలో కండువాలు కప్పి ఆహ్వానించిన తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత..!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ , నవంబర్ 6 , జన సంఘర్షణ : తెలంగాణ రక్షణ సేనలోకి బోధన్ పట్టణానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో చేరారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో గురువారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. బోధన్ పట్టణ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు వడ్ల సతీష్ చారి ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు, బీఆర్ఎస్వీ నాయకులు, విశ్వకర్మ, కమ్మరి, వడ్రంగి సంఘాలకు చెందిన సభ్యులు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత స్వయంగా..! పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన యువత, సంఘాల సభ్యులు ఒకేసారి పెద్ద సంఖ్యలో చేరడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



యువతకు సముచిత ప్రాధాన్యత ఇస్తాం: కవిత : ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత నూతనంగా చేరిన యువకులు, నాయకులు, సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తూ, తెలంగాణ రక్షణ సేనలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆకాంక్షించినట్లు నాయకులు తెలిపారు. యువత చురుకైన భాగస్వామ్యంతో ప్రజా సమస్యలపై పనిచేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

బోధన్‌లో చేరికలతో రాజకీయ చర్చ : వడ్ల సతీష్ చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలతో బోధన్ పట్టణానికి చెందిన యువతలో తెలంగాణ రక్షణ సేన పట్ల ఆసక్తి వ్యక్తమవుతోందని నాయకులు పేర్కొన్నారు. వివిధ సామాజిక వర్గాల సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. బోధన్ ప్రాంత ప్రజా సమస్యలు, యువత ఆకాంక్షలు,..! సామాజిక వర్గాల అభివృద్ధి అంశాలపై భవిష్యత్తులో మరింత చురుకుగా పనిచేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ..!!లిసంబంధించిన వివరాలను తెలంగాణ రక్షణ సేన స్టేట్ కో-ఆర్డినేటర్ పురాణి దిలీప్ కుమార్ వెల్లడించారు. బోధన్ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ చేరికల..!! కార్యక్రమం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



బోధన్‌లో టపాసుల దుకాణాల ఏర్పాటుకు తప్పనిసరి అనుమతులు

భద్రతా నిబంధనలు పాటించాలి...!!! దుకాణాల వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలి

ం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 7/(జనసంఘర్షణ) : బోధన్:..!! దీపావళి పండుగను పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా పోలీస్ శాఖతో పాటు సంబంధిత ఇతర శాఖల అనుమతులు పొందాలని పట్టణ సీఐ వెంకట నారాయణ సూచించారు. టపాసుల విక్రయాల సందర్భంగా ఎలాంటి అగ్ని ప్రమాదాలు..!! చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి దుకాణం వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ నిబంధనలను..!! కచ్చితంగా పాటించాలని వ్యాపారులకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకట నారాయణ హెచ్చరించారు.



డిసెంబర్ 9 చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ



కరపత్రం ఆవిష్కరించిన తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, నవంబర్ 07(జనసంఘర్షణ): దుమ్ముగూడెం మండల తుడుందెబ్బ కమిటీ ఆధ్వర్యంలో కోమరం భీమ్ విగ్రహం వద్ద డిసెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాన్ని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాపుల నాగరాజు మాట్లాడుతూ డిసెంబర్ 9న జరిగే చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభను ఆదివాసీ ప్రజలందరూ ఐక్యంగా కదిలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను, ఆదివాసీ హక్కులు మరియు చట్టాల ఉల్లంఘనలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ లంబాడా సమస్యపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించేందుకు ప్రతి ఆదివాసీ యువతీ యువకులు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆదివాసీల హక్కులు, చట్టాలను తుంగలో తొక్కుతున్న ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని, ఆదివాసీల సహజ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. “ఆదివాసీ హక్కుల పరిరక్షణే లక్ష్యం, జాతి అస్తిత్వమే మన పోరాటం” అనే నినాదంతో డిసెంబర్ 9న జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, కణితి బాలు, జగదీష్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగ వేళ బాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డి సుడిగాలి పర్యటన

పలు గ్రామాల్లో పర్యటించి జన్మదిన వేడుకలు, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి..!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 7/(జన సంఘర్షణ) బాన్సువాడ:..!!! దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పండుగ వాతావరణంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా గడిపారు.

ఇబ్రహీంపేట్‌లో జన్మదిన వేడుకలు : మొదట ఇబ్రహీంపేట్ గ్రామంలో రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

బొప్పాస్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం : అనంతరం..! నస్రుల్లాబాద్ మండలంలోని బొప్పాస్‌పల్లి గ్రామంలో విలేజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగ్రామ్ నాయక్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

సొంత ఇంటి నిర్మాణ పనుల పరిశీలన : అనంతరం నస్రుల్లాబాద్‌లో తన సొంత ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి, నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు.

టీ కొట్టులో కార్యకర్తలతో ఆత్మీయ ముచ్చట్లు : ఆ తర్వాత బాన్సువాడ పట్టణంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన మన టీ కొట్టును సందర్శించారు. అక్కడ కొద్దిసేపు టీ తాగుతూ కార్యకర్తలతో సరదాగా ముచ్చటించారు. టీ కొట్టు యజమాని రవీందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

బోర్లం క్యాంపులో కుటుంబ సభ్యులతో ఆత్మీయ కలయిక : అనంతరం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు బోర్లం క్యాంపులోని తన సమీప బంధువు పెద్ద పట్లోళ్ల విట్టల్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ కుటుంబ సభ్యులను కలుసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కొద్దిసేపు వారితో ఆత్మీయంగా గడిపిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరారు. పండుగలు ప్రజల మధ్య ఆత్మీయతను,..!! సోదరభావాన్ని పెంపొందిస్తాయి. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయంగా గడిపినట్లు ఈ పర్యటనలో స్పష్టమైంది. ఈ కార్యక్రమాల్లో..!! బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఏనుగు రవీందర్ రెడ్డి కుటుంబ కాంగ్రెస్ సభ్యులు, వివిధ మండలాల నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.









Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co